3 MAY 2018



'...లకు ఇబ్బందులు లేకుండా చూడాలి'



చమురు సంస్థల అధికారులతో చర్చిస్తున్న పరిపాలనాధికారి దవులూరి

యానాం, మే2: నియోజకవర్గంలో పెట్రోల్ వినియోగంలో వాహనదారులకు, స్థానిక ప్రజ
లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వర
రావు అన్నారు. బుధవారం తన కార్యాలయంలో చమురు సం స్థలకు సంబంధించిన ఉన్నత అధి
కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐఓసీఎల్ రీజనల్ మేనేజర్ ఆటీర్ మిశ్రా, బీపీసీఎల్
రీజనల్ మేనేజర్ సురేష్, యస్ఆర్ రీజనల్ మేనేజర్ సురేంద్రబాబుతో పాటు పలు పెట్రోల్
చమురు సంస్థల ప్రతినిధులు హాజరైయ్యారు. ప్రస్తుతం యానాంలో నెలకొన్న పెట్రోల్ సంస్థకు
సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎటువంటి కేసులు లేకుండా యానాం పెట్రోల్ బంక్‌లపై
ఉన్నతాధికారులు అభియోగాలు మోపడం సరికాదన్నారు. ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు
లేకుండా పెట్రోల్ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అయితే హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు
సమావేశానికి హాజరుకాలేదు. దీనిపై చమురు సంస్థల అధికారులు ఉన్నతాధికారులతో చర్చించి
సమస్యను పరిష్కరించేదిశగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

## దేవస్థాన షాపు యాజమానులతో సమావేశం

యానాం, మే2: నియోజకవర్గంలోని వేం కటేశ్వర ఆలయ సమూదాయ కమిటీ అధ్ నంలో
ఉన్న ఆలయ భూముల్లో ఉన్న షాపుల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఆలయ క
మిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్ నేతృత్వంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వర
రావు కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ప్రస్తుతం షాపుల స్థితిగతులు, గతంలో నిర్ణయిం
చిన అద్దె, బకాయిలు తదితర అం శాలపై చర్చించారు. దేవస్థాన షాపులకు అద్దె పెంచే విష
యంపై చర్చించారు. దీనిపై కమిటీ ప్రతినిధులతోపాటు వర్తకులు, అద్దె దారులు తమ
అభిప్రాయాలను వివరించారు. దీనికి సంబంధించి మరో సమావేశం పుదుచ్చేరి ఆరోగ్యశాఖ
మంత్రి మల్లాడి కృష్ణారావు నేతృత్వంలో జరగనుంది. ఈ సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధు
లతో పాటు వర్తక సంఘం ప్రతినిధులు, అద్దెదారులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకారుడు సత్తిపండుకు అభినందన

యానాం, మే2: యానాం నియోజకవ
ర్గంలో అద్దాలపై సూదితో వివిధ రకాల
చిత్రాలను గీసే చిత్రకారుడు సత్తిపండుకు
రాష్ట్రపతి రామనాథ్ గోవింద్ అభినందన
పత్రాన్ని పంపారు. ఇటీవల సత్తిపండు
అద్దంపై శ్రీరాముడి చిత్ర పటాన్ని గీసి
రాష్ట్రపతికి పంపారు. దీనిపై రాష్ట్రపతి
అభినందనలు తెలుపుతూ కార్యాలయం
నుంచి సత్తిపండుకు లేఖను పంపారు. ఈ
సందర్భంగా సత్తిపండును పలువురు
అభినందన తెలిపారు. చిత్రకారుడు సత్తిపం
డుకు చిన్ననాటి స్నేహితుడు కుంచం సత్య
వంత గుప్త తదితరుల ప్రోత్సాహంతో ఈ విధమైన కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు.
పుదుచ్చేరి ప్రభుత్వం గుర్తింపు కూడా ఉండాలని పలువురు కోరుతున్నారు.



రాష్ట్రపతి కార్యాలయం నుంచి సత్తిపండుకు
వచ్చిన అభినందన పత్రం

## మహిళా హక్కులపై అవగాహన సదస్సు

ఫరంపేట (యానాం),మే2: : స్థానిక ఫరంపేటలోని న్యూ రాజీవ్‌నగర్‌లోని ప్రజలకు హక్కు
లపై అవగాహన సదస్సు నిర్వహించారు. యానాం చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.
మహిళలు, బాలలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారులు, బాల్య వివాహాలు తదితర
అంశాలపై అవగాహన కల్పించారు. బాలలపై అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని, పిల్ల
లను జాగ్రత్తగా చూడాలని సూచించారు. చిన్నపిల్లలపై దాడుల చేసినవారిపై కఠిన శిక్షలు వి
ధిస్తారని తెలిపారు. అటువంటి సంఘటనలు జరిగితే 1098కు సమాచారం అందజేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రతినిధులు కె. శ్రీనివాస్, కె.దేవిశ్రీదేవి, యస్. విజయలక్ష్మిలతోపాటు గ్రామ
ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలలోని మహిళలకు అవగాహన కల్పిస్తున్న చైల్డ్‌లైన్ ప్రతినిధులు

3 MAY 2018

## యానాం వాసికి రాష్ట్రపతి అభినందన లేఖ



అభినందన లేఖ చూపిస్తున్న
గ్రంధి సత్యనారాయణ

యానాం, న్యూస్‌టుడే: అద్దాల వెనుక
దేవుళ్ల బొమ్మలు వేసి ప్రముఖులకు కాను
కలు పంపడాన్ని అభిరుచిగా మార్చుకున్న
యానాంకు చెందిన తాళ్ల వ్యాపారి గ్రంధి
సత్యనారాయణ అలియాస్ సత్తిపండుకు
భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభి
నందన లేఖ పంపారు. శ్రీరామనవమి
సందర్భంగా సీతా, లక్ష్మణ సమేత శ్రీరామ
చంద్రుడి చిత్రాన్ని అద్దం వెనుక సూదితో
చెక్కి పంపిన సత్యనారాయణకు రాష్ట్రపతి
రామ్‌నాథ్ కోవింద్ అభినందనలు తెలియ
జేయమని కోరినట్లు ఆయన వ్యక్తిగత
కార్యదర్శి విక్రమ్ సింగ్ లేఖ పంపించారు.
20 ఏళ్ల నుంచి పలువురు జాతీయ, అంత
ర్జాతీయ ప్రముఖులకు సత్యనారాయణ
ఇలా కానుకలు పంపారు.

సాక్షి 3 MAY 2018

# నిబంధనలకు విరుద్ధంగా డ్రెయిన్ నిర్మాణం

**ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయడంపై విమర్శలు**

యానాం:

నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయడంపై దళితసంఘాలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోట్లాదిరూపాయిలు ఇతర పనులకు ఖర్చు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మళ్లీ మరొక పనికి ఎస్సీనిధులు వినియోగిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

నియోజకవర్గ పరిధిలోని శివారు గ్రామమైన సీతారామనగర్ నుంచి ఐలాండ్ 3 వరకు నిర్మిస్తున్న డ్రెయిన్ నిర్మాణం రూ.1కోటి 50లక్షలతో చేపట్టారు. అయితే 5 సంవత్సరాల క్రితం చేపట్టిన కుడి వైపు నిర్మాణం ఇప్పటికీ పూర్తికాలేదని ఆ నిధులకు సంబంధించి వివరాలు లేవని కాని మళ్లీ రెండోవైపు కొత్తగా నిర్మాణం చేస్తున్నారని దరియాలతిప్ప గ్రామ పెద్ద నబ్బుతి శ్రీనివాసరావు ఆరోపించారు. డ్రెయిన్ నిర్మాణంకు నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వినియోగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం సీతారామనగర్ నుంచి నివాసాల వెంబడి డ్రెయిన్ నిర్మాణం ఒక వైపు చేపట్టారని కాని అది ఇప్పటికీ పూర్తి కాలేదని అన్నారు. అయినా ఈ డ్రెయిన్ నిర్మాణం వల్ల రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం టెండర్ వేయడం నిర్మాణాలు చేపట్టడం సగంలో నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. ఈ డ్రెయిన్‌కు పీడబ్ల్యూడీ జనరల్ ఫండ్స్ ఖర్చుచేయాల్సి వుందని అన్నారు. కాని ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు వినియోగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే మెట్టకూరు రహదారి అభివృద్ధికి కోట్లాది రూపాయిలు ఖర్చు చేసారని ఆయన అన్నారు.

**మౌలిక సదుపాయాలు కల్పించాలి**

ఎస్సీ గ్రామాల్లో అనేక సమస్యలు వున్నాయి. అయినా వాటిని పట్టించుకోకుండా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు ఇతర ప్రాంతాల్లోని నిర్మాణాలకు ఖర్చు చేయడం ఎంతవరకు భావ్యమని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా దరియాలతిప్ప, పరంపేట, అంబేద్కర్‌నగర్, మెట్టకూరు, భీమ్‌నగర్, తదితర ప్రాంతాల్లోని ఎస్సీ గ్రామాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాల్సివుందని కాని వీటిని పట్టించుకోవడం లేదని అన్నారు.

**ఎల్జీకి ఫిర్యాదు**

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు వేరేపనులకు మళ్లించడంపై ఎల్జీ కిరణ్‌బేడీకి ఫిర్యాదు చేసినట్లు దరియాలతిప్ప గ్రామపెద్ద నబ్బు తి శ్రీనివాసరావు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా స్థానిక అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.



గతంలో అసంపూర్తిగా చేపట్టిన సీతారామనగర్ డ్రెయిన్ నిర్మాణం

## దేవస్థానం షాపులకు అద్దె నిర్ణయం

**వ్యాపారుల సమక్షంలో అంగీకారం**

యానాం: శ్రీవేంకటేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలోని పట్టణ పరిధిలో వున్న షాపులకు అద్దె పెంపునకు సంబంధించి బుధవారం స్థానిక ఆర్‌ఏఓ కార్యాలయంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇప్పటికే అద్దెకు వుంటున్న వ్యాపారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. షాపుల ద్వారా వచ్చే ఆదాయంతోటే స్వామివారి ఉత్సవాలు, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు అయితే ప్రస్తుతం ఆ ఆదాయం సైతం సరిపోని పరిస్థితి ఏర్పడిందని ఈ నేపథ్యంలో అద్దెలు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని దేవస్థానం కమిటీ చైర్మన్ కాపగంటి ఉమాశంకర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అద్దెల పెంపునకు అందరూ అంగీకరించారు. వెంకన్న కాంప్లెక్స్ పరిధిలోని షాపులకు ఒక్కొక్కటికి రూ.3వేలు, మహాలక్ష్మీకాంప్లెక్స్‌లోని చిన్నషాపులకు రూ.2వేలు, పిఠాపురం కాంప్లెక్స్‌లోని షాపులకు రూ.2,500, చిన్నషాపులకు రూ.1,500 చొప్పున పెంచ దానికి వ్యాపారులు అంగీకరించినట్లు ఉమాశంకర్ తెలిపారు. ఈ కొత్త అద్దెలు జూన్1 నుంచి అమలులోనికి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తకసంఘం అధ్యక్షుడు నల్లావెంకన్న, విసాకోటి చిన్న, రేఖాడి చంద్రశేఖర్, వడాల సుబ్బారావు, బచ్చా చంటి, తలాటం ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలలపై లైంగిక దాడులను అరికట్టాలి

**చైల్డ్‌లైన్1098 అవగాహన కార్యక్రమం**

యానాం: సమాజంలో ప్రస్తుతం బాలలపై జరుగుతున్న లైంగికదాడులను అరికట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆవిధంగా వాటిని ఉల్లంఘించి చట్టాలు గూర్చి ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరచు కోవాలని పలువురు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సూర్యారాజీవ్‌నగర్, పరంపేట గ్రామాల్లో చైల్డ్‌లైన్ 1098 ఆధ్వర్యంలో బాలలపై నిత్యం జరుగుతున్న పాశవికమైన దాడులు, బాల్యవివాహాలు, లైంగికదాడులను అరికట్టడం పై మహిళాసంఘాలు అవగాహన పొందాలని అన్నారు. ఆడపిల్లలను ఒంటరిగా వదిలి వెళ్లకుండా వుండటం, వారి విద్యాభివృద్ధికి కృషి చేయడం వంటి అంశాలు గూర్చి వివరించారు. చిన్నపిల్లలపై దాడులుచేస్తే పాస్కో యాక్ట్ 2012 ప్రకారం యావజ్జీవ కారాగారం, మరణశిక్ష వుంటుందని తెలిపారు. బాల్యవివాహాలు, తప్పిపోయిన బాలుర సమాచారం, అనాథ బాలల సమాచారం, బాలల అక్రమరవాణా, చిన్న పిల్లలపై లైంగిక దాడుల ఘటనలు గూర్చి ఉచిత ఫోన్ నెంబర్ చైల్డ్ లైన్ 1098కు ఫోన్ చేసి తెలపాలని వెంటనే భద్రత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె.శ్రీనివాస్, కె. దేవి, శ్రీదేవి, ఎస్.విజయలక్ష్మి, గ్రామ పెద్దలు జి.సత్యనారాయణరాజు, జనుపల్లి భవాని, శీలం దేవి, అనసూరిదేవి మహిళలు పాల్గొన్నారు.



చైల్డ్‌లైన్ 1098 ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## దళిత మహిళకు దేవాలయ ప్రవేశం నిరాకరణ

**సామాజిక మీడియాలో వైరల్‌గా మారిన వైనం**

యానాం: పుదుచ్చేరిలోని కామాక్షి సమేత బూదానేశ్వరా దేవాలయంలోకి ఒక దళితమహిళకు ప్రవేశం నిరాకరించడం బుధవారం సామాజిక మాధ్యమాల్లో సంచలనం రేపింది. కునిచంపేట దళిత కాలనీకి చెందిన రాధ అనే దళిత మహిళ దేవాలయంలోనికి ప్రవేశించడానికి ప్రయత్నించింది. కొంత మంది అక్కడే వున్న వ్యక్తులు వచ్చి దేవాలయం తమ కులానికి చెందినదని దేవాలయంలోనికి ప్రవేశం లేదని స్పష్టం చేశారు. ఇది కాస్తా సామాజిక మాధ్యమాల్లో పుదుచ్చేరివ్యాప్తంగా వైరల్ గా మారింది. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ చాలాసంవత్సరాలనుంచి కాలనీవాసులు దేవాలయం వద్దకు ఉత్సవాలను చూడడానికి వచ్చినప్పటికీ వారంతా దేవాలయం బయటే పూజలు చేసుకోవడం చాలాసంవత్సరాలుగా కొనసాగుతుందని పేర్కొంది. ఎవరూ దేవాలయంలోనికి వెళ్లడానికి సాహసం చేయరని అంది. దీనిపై అధికారులు విచారణకు ఆదేశించారు.

3 MAY 2018

## సతీష్ అరెస్టుకు ఖండన

ప్రజాశక్తి - యానాం

కాకినాడలో అదాని పరిశ్రమలో వారంరోజులుగా న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మెచేస్తున్న కార్మికులకు మద్దతుగా నిలబడిన కాకినాడ క్లస్టర్ సిఐటియు నాయకుడు సతీష్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని యానాం సిఐటియు నాయకులు జి.దుర్గాప్రసాద్ ఖండించారు. పోలీసులు యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నారన్నారు. యాజమాన్యం కార్మిక చట్టం అమలుచేయనందుకు వారిపై కేసులు పెట్టకుండా కార్మికుల పక్షాన పోరాడిన సిఐటియు నాయకుడిని అరెస్ట్ చేయడం దారుణమని, చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే ఇలాచేస్తే కార్మికులు, ప్రజలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోక తప్పదన్నారు. తక్షణమే అరెస్ట్ చేసిన సిఐటియు నాయకుడు ఆర్.సతీష్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పెట్రోలు కొరతపై చర్చ

ప్రజాశక్తి - యానాం

వారంరోజులుగా యానాంలో పెట్రోల్ కొరతతో వాహన దారులు పడుతున్న ఇక్కట్లపై యానాం పరిపాలనాధికారి కార్యాలయంలో వివిధ పెట్రోల్ సంస్థల రీజనల్ మేనేజర్లతో యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు చర్చించారు. పెట్రో సంస్థల అధికారులు మాట్లాడుతూ తమకు పైనుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం యానానికి పెట్రోల్ కోటా తగ్గించామన్నారు. కోటా పెంచేందుకు త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ చర్చల్లో ఐఒసిఎల్ రీజనల్ మేనేజర్ జైబీర్‌మిత్ర, బిపిసిఎల్ రీజనల్ మేనేజర్ సురేంద్రబాబు, ఎస్సార్, ఇతర కంపెనీల అధికారులు పాల్గొన్నారు.

## చిత్రకారుడికి రాష్ట్రపతి అభినందనలు

అద్దాలపై చిత్రాలు గీసే ప్రముఖ చిత్రకారుడు గ్రంధి సత్తిపండుకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు. సత్తిపండు గీసిన చిత్రాన్ని రాష్ట్రపతికి ఇటీవల పంపించారు. అద్భుత చిత్రాన్ని గీసి పంపినందుకు రాష్ట్రపతి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రపతి సెక్రటరీ విక్రమ్‌సింగ్ సంతకంతో పత్రాన్ని అందుకున్నారు. సత్తిపండు మాట్లాడుతూ ఇంతకు ముందు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, పుదుచ్చేరి ఎల్‌జి కిరణ్‌బేడికి చిత్రాలు పంపానన్నారు.

## వేసవిలోనూ మినీ బాలభవన్

ప్రజాశక్తి-యానాం

వేసవి సెలవుల్లో కూడా జవహర్ మినీ బాలభవన్ అందుబాటులో ఉంటుందని దీన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాళే సాయినాథ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యానాం విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. శాస్త్రీయ నృత్యం, సృజనాత్మక చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, వాయిద్య సంగీతం కీబోర్డు, వీణ, వయోలిన్, క్రీడా విభాగాల్లో 6 నుండి 16 సంవత్సరాలు వయస్సు కలిగిన విద్యార్థులకు శిక్షణ ఇస్తారు అని తెలిపారు. ఇతర వివరములకు మినిబాలభవన్ సూపర్‌వైజర్ చింతా కొండలరావును సంప్రదించవలసినదిగా కోరారు.




3 MAY 2018

## యానాంకు ఇంధన సమస్య రాకుండా చర్యలు



చమురు కంపెనీల అధికారులతో సమీక్షిస్తున్న పరిపాలనాధికారి దవులూరి

యానాం: యానాంలో కొన్ని రోజులుగా పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ దొరకని సమస్య తలెత్తిన నేపథ్యంలో దాని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పెట్రోలియం సంస్థల అధికారులు హామీ ఇచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఆర్‌ఏఓ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ కొరత ఏర్పడటంతో ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో వలే కోటాను యథావిధిగా పెంచాలని యానాంలో ఇంధన సమస్య తలెత్తకుండా అన్ని పెట్రోల్ బంకులకు పూర్తిస్థాయిలో పెట్రోల్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని సమావేశంలో పాల్గొన్న పెట్రోలియం అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఓసీఎల్ రీజనల్ మేనేజర్ జబీర్ మిశ్రా, బీపీసీఎల్ రీజనల్ మేనేజర్ సుఖేష్, ఎస్సార్ ఆర్‌ఎం సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## దళిత కవులకు ప్రాధాన్యతపై స్పందన

యానాం: భారత సాంస్కృతిక మంత్రిత్వశాఖ అధీనంలో నిర్వహించబడుతున్న సాహిత్య అకాడమీలో గల వివిధ సాహిత్య విభాగాల్లో ముఖ్యంగా సాధారణ సలహా మండలిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కవులకు సమన్యాయం, గుర్తింపు, గౌరవ పురస్కారాలు దక్కడం లేదని పుదుచ్చేరి భారతీయ దళిత సాహిత్య అకాడమీ అధ్యక్షుడు, జనమిత్ర సంపాదకులు పొనుగుమట్ల విష్ణుమూర్తి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు తాను సాహిత్యఅకాడమీ అధ్యక్షుడు డాక్టర్ విశ్వనాథ్ ప్రసాద్ తివారి, కార్యదర్శి కేఎస్‌రావుకు తాను లేఖ రాసినట్లు తెలిపారు. కేంద్రపాలిత ప్రాంతంలో సుప్రసిద్ధ దళితకవి, విమర్శకుడు మహానందన్‌కు ఇప్పటి వరకు ఎటువంటి పురస్కారం దక్కకపోవడాన్ని లేఖలో ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ మేరకు సాహిత్య అకాడమీ స్పందించిందని కార్యదర్శి రేణుమోహన్‌ఖాన్ స్పందించి తనకు లేఖ రాసారని అర్హులైన కవుల ఎంపిక వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టినట్లు తెలిపారన్నారు.

## ఎన్‌గ్రేవింగ్ వర్క్‌తో సీతారాములవారి చిత్రం

గ్రంధి సత్తిపండుకి రాష్ట్రపతి కోవింద్ నుంచి ప్రశంసలు



రాష్ట్రపతికి పంపిన సీతారాములవారి కళాఖండంతో సత్తిపండు

యానాం (ముమ్మిడివరం): యానాంకు చెందిన ప్రముఖ చిత్రకారుడు గ్రంధి సత్యనారాయణ(సత్తిపండు)ఎన్‌గ్రేవింగ్ చిత్రకళా నైపుణ్యాన్ని ఉపయోగించి తీర్చిదిద్దిన వర్క్‌తో శ్రీసీతారాములవారి కళాఖండాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిందుకు ఇటీవలి పంపించారు. ఈ నేపథ్యంలో కళాఖండాన్ని అందుకున్న రామ్‌నాథ్ కోవింద్ దాని చిత్రీకరణపైన, సత్తిపండు కళా నైపుణ్యంపైన ప్రశంసలు కురిపిస్తూ ఆయన తన కార్యాలయం నుంచి బుధవారం లేఖను పంపారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి కార్యదర్శి విక్రమ్ సింగ్ రాష్ట్రపతిభవన్ నుంచి ప్రత్యేకంగా ప్రశంసలు వ్యక్తం చేశారు. సత్తిపండు మాట్లాడుతూ మిర్రర్‌పై ఎన్‌గ్రేవింగ్ వర్క్ చేసి పలు కళాఖండాలను ప్రధానమంత్రులు, రాష్ట్రపతులు ముఖ్యమంత్రులకు పంపుతున్నట్లు తెలిపారు. తన కళానైపుణ్యాన్ని పుదుచ్చేరి ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

విజయభాను
3 MAY 2018

# దేవస్థానం కమిటీతో ఆర్ఎఓ చర్చలు

యానాం : దేవస్థానం కమిటీలో ఉన్న పలుసమస్యలపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు కమిటీ సభ్యులతో చర్చలు జరిపారు. బుధవారం సాయంత్రం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయంలో దేవస్థానం కమిటీ చైర్మన్ కాపుగంటి ఉమా శంకర్, కమిటీ సభ్యులు దేవస్థానం అధీనంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారులతో చర్చించారు. షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న వివిధ షాపులకు అద్దెలు పెంచే వ్యవహారంపై చర్చించారు. దేవస్థానానికి అద్దెబకాయిలు సత్వరం చెల్లించాలని, వ్యాపారులు సహకరించాలని కోరారు. దీనిపై ప్రభుత్వ నిర్ణయంమేరకు పాతవారికే అద్దెలు పెంచి ఇవ్వాలా లేదా షాపులకు వేలంపాట నిర్వహించి కొత్తవారికి ఇవ్వాలానే అంశంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గందం శంకరరావు, కార్యదర్శి ఆకుల నాగేశ్వరరావు, కోశాధికారి కాదా వెంకటేశ్వరరావు, కె. గాంధీ, వ్యాపారులు తదితరుల పాల్గొన్నారు.

# ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం

యానాం : యానాంలో ఆయిల్ అమ్మకాలపై నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు కంపెనీల ప్రతినిధులతో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు సమావేశం నిర్వహించి చర్చించారు. బుధవారం సాయంత్రం పరిపాలనాధికారి కార్యాలయంలో మూడు ఆయిల్ కంపెనీలకు చెందిన ప్రతినిధులకు గాను ఇద్దరు ప్రతినిధులు హాజరై ఆయిల్ పరిశ్రమ తీసుకున్న నిర్ణయం మేరకు యానాంలోని పెట్రోల్ బంక్‌లకు కొంత కోటా తగ్గించడం జరిగిందని అయితే వినియోగదారుల ఇక్కట్లను దృష్టిలో పెట్టుకొని పరిపాలనాధికారి ఆదేశాలమేరకు ఆయిల్ కోటాను యథావిధిగా సరఫరాచేయడం జరుగుతుందని వినియోగదారుడు వాహనం తీసుకొని వస్తే ఆయిల్ తప్పనిసరిగా ఇవ్వాలని టిన్‌లలోను, ప్లాస్టిక్ సీసాలతో ఇవ్వరాదని పెట్రోల్ బంక్ యాజమాన్యానికి సూచించారు. ప్రధానంగా హెచ్‌పిసిఎల్ యాజమాన్యం వలన ఈ సమస్య ఉత్పన్నమైందని దీనిని పరిష్కరించవలసింది వారేనన్నారు. ఈ సమస్యపై ఆయిల్ కంపెనీల యాజమాన్యంతో పరిపాలనాధికారి చర్చించి నిర్ణయం తీసుకోవలసి ఉందన్నారు. ఈ సమావేశంలో సురేష్, జె. మిశ్ర, గున్నారావు, తదితరులు పాల్గొన్నారు.

3 MAY 2018

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**యానాంప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గంలో పెట్రోల్ వినియోగానికి సంబంధించివాహనదారులకు స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పరిపాలనాధికా దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నా రు. బుధవారం తన కార్యాలయంలో వివిధచమురు సంస్థలకు సంబంధించి ఉన్నత అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఐఒసిఎల్ రిజనల్ మేనేజర్ జబీర్ మిశ్రా బిపిసిఎల్ రిజనల్ మేనేజర్ సురేష్ ,యస్ ఆర్ రిజనల్ మేనేజర్ సురేంద్రబాబు తో పాటు పలుపెట్రోల్ చమురు సంస్థల ప్రతి నిదులు హాజరై య్యారు. ప్రస్తుతం యానాంలో నెలకొన్న పెట్రోల్ సంక్షోభ సంబందించిన అంశాలపై చర్చించారు. ఎటువంటి కేసులులేకుండా యానాం పెట్రోల్ బంక్ లపై ఉన్నత అదికారులు అభియోగాలు మోపడం సరికాదని దీనికి సంబందించి ఎటువంటి నిషూపేర్పాటు చేసుకున్నప్పటికీ కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెట్రోల్ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అయితే హెచ్ పిసిఎల్ ప్రతినిదులు ఎవరూ ఈసమావేశానికి హాజరుకాలేదు.దీనిపై చమురుసంస్థల అదికారులు ఉన్నత అదికారులతో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు.

# దేవస్థాన షాపు యాజమానులతో సమావేశం

**యానా ంప్రభన్యూస్ :**

యానాం నియోజకవర్గంలోని వేంకటేశ్వర దేవస్థానఆలయ సముదాయ కమిటీ ఆదీనంలో ఉన్న ఆలయ భూముల్లో ఉన్న షాపులు యాజమనులతో సమావేశం నిర్వహించారు. ఆలయకమిటీ అద్యక్షుడు కాపుగంటి ఉమాశంకర్ నేతృత్వంలో పరిపాలనాదికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు కార్యాలయంలో ఈసమావేశం జరిగింది.ప్రస్తుతం షాపుల స్థితిగతులు, గతంలో నిర్ణయించిన అద్దె ,బకాయిలు తదితర అంశాలపై చర్చించారు. దేవస్థాన షాపులకు కూడాఅద్దె పెంచె విషయంపై చర్చించారు. దీనిపై కమిటీ ప్రతినిదులతో పాటు వర్తకలు , అద్దెదారులు తమతమ అభిప్రాయాలను వివరించారు. దీనికి సంబంధించి మరోసమావేశం పుదుచ్చేరి మంత్రిమల్లాడి కృష్ణారావు నేతృత్వంలో జరగనుంది. ఈసమావేశంలో ఆలయకమిటీ ప్రతినిదులతోపాటు వర్తకసంఘం ప్రతినిదులు , అద్దెదారులు తదితరులుపాల్గొన్నా రు.

# చిత్రకారుడు సత్తివండుకు రాష్ట్రపతి అభినందన

**యానాం, ప్రభన్యూస్ :** యానాం నియోజకవర్గంలో అద్దాలపై సూదితో వివిధ చిత్రాలను గీసే చిత్రకారుడు సత్తివండు కుభరత రాష్ట్ర పతి రామ నాథ్‌గోవింద్ అభినందన పత్రాన్ని పంపారు. సత్తివండు ఇప్పటికే దేశ విదేశాల ప్రముఖ లకు వివిధరకాలచిత్రాలన ు గీసి అందరిమన్నలను పొందిన విషయంతెలిసిందే.ఇటీవల అద్దం పై శ్రీరాముడునిచిత్ర పటాన్ని గీసి రాష్ట్ర పతికి పంపడం జరిగింది. దీనిపై రాష్ట్ర పతి అభినందనలు తెలుపుతూ కార్యాలయం నుంచి సత్తివండుకులేఖను పంపారు. ఈసందర్భంగా సత్తివండు ను పలువురు అభినందన తెలిపారు.

# గ్రామాలలో మహిళలకు అవగాహన సదస్సు

**యానాం ప్రభన్యూస్ :** స్థానికవరంపేటలో ని న్యూ రాజీవ్ నగర్ గ్రామంలోని ప్రజలకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యానాం చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది. ముఖ్యంగా గ్రామంలోని మహిళలకు బాలలపై ఈకార్యక్రమం జరిగింది. బాలలపై జరుగుతున్న లైంగికవేదింపులు అత్యాచారాలు బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలంపై అనేక రకాలుగా దాడులు జరుగుతున్నాయని పిల్లలను జా గ్రత్తగా చూడాలని ఈసదర్భంగా సూచించారు. చిన్న పిల్లలపై దాడుల చేసినవారిపై కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని అటు వంటి సంఘటనలు జరిగితే 1088 కుసమాచారం అందించాలన్నా రు. ఈకార్యక్రమంలో చైల్డ్ ప్రతినిధిలు కె.శ్రీనివాస్ , కె.దేవి శ్రీదేవి,విజయలక్ష్మి తదితరులుపాల్గొన్నా రు